మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 23.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 79 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## ఢిల్లీకి రేవంత్.. 20వ సారి!

- రెండు రోజులపాటు హస్తినలోనే ముఖ్యమంత్రి బస
- పీసీసీ చీఫ్, మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానంతో చర్చ
- పీసీసీ చీఫ్ పగ్గాలు మంత్రికి?.. ఇన్‌చార్జి కూడా మార్పు

హైదరాబాద్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రత్యేక విమానంలో వెళ్లారు. వారం కిందటే ఢిల్లీకి వెళ్లిరాగా.. మరోసారి పిలుపు రావడం గమనార్హం. రేవంత్‌రెడ్డి సీఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి వెళ్లడం ఇది 20వసారి. వారంతా రెండు రోజులపాటు ఢిల్లీలోనే ఉంటారని, అధిష్ఠానంతో చర్చలు జరుపుతారని సమాచారం. పీసీసీ అధ్యక్ష పదవి మార్పుపై › 9వ పేజీలో

# సీఎం శాఖలో పదోన్నతుల అగ్రాస్!

**ఎస్సీ గురుకుల సొసైటీలో చేతులు మారిన కోట్లు.. డీఎల్, ప్రిన్సిపాల్ ప్రమోషన్లు, బదిలీల్లో అక్రమాలు**

*'అడిగినంత డబ్బు ముట్టజెప్పు.. కావాల్సిన ప్రమోషన్ పట్టు. నచ్చిన చోటుకు వెళ్లు' ఇదీ స్వయంగా సీఎం రేవంత్ అజమాయిషీలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ గురుకుల సొసైటీ పరిధిలోని డీఎల్, ప్రిన్సిపాళ్ల ప్రమోషన్లు, బదిలీల తీరు.*

*ఓ అధికార పార్టీ నాయకుడు, ఓ యూనియన్ లీడర్, ఇద్దరు ఉన్నతాధికారులు, ఓ డాటా ఎంట్రీ ఆపరేటర్ చక్రం తిప్పి కోట్లు దండుకున్నారు. సమస్యలను చక్కదిద్దాల్సిన అధికారులే ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లకు సదరు వ్యక్తులతోనే రావాలని బాహాటంగా సూచించారు. వెరసి అనుభవం, అర్హతలున్నా ప్రమోషన్లు రాక కొందరు బలైతే, మరికొందరు స్థానికతనే కోల్పోయారు. ఈ వ్యవహారంపై సీఎస్‌కు ఫిర్యాదు చేసి 15రోజులు దాటినా ఇప్పటికీ చర్యల్లేవని ఉద్యోగులు వాపోతున్నారు*



- చక్రం తిప్పిన సొసైటీలోని ఇద్దరు ఉన్నతాధికారులు
- ప్రభుత్వ మార్గదర్శకాలకు, సొసైటీ బైలాకు పాతర
- జోన్లకు జోన్లే మార్పు.. ఫోకల్ టు ఫోకల్ బదిలీలు
- అక్రమాలపై విచారణకు డిమాండ్ చేస్తున్న ఉద్యోగులు
- సీఎస్‌కు, ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేసినా చర్యల్లేవ్
- తప్పులు జరిగితే రాసివ్వండి: సొసైటీ సెక్రటరీ వర్షిణి

మ్యాకం రవికుమార్/హైదరాబాద్, ఆగస్టు22 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ పరిధిలో మొత్తం 30 డిగ్రీ కాలేజీలున్నాయి. వాటిలో 3 ప్రత్యేక డిగ్రీ కాలేజీలు మినహా 27 మహిళా డిగ్రీ కాలేజీల్లో మొత్తం 1017 మంది రెగ్యులర్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రభుత్వం 2017, ఆ తర్వాత 2019లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేపట్టింది. తాజాగా 2022లో డీఎల్ పోస్టులు మంజూరు చేయగా, ఇటీవలే నియామకం చేపట్టింది. విధివిధానాలంటూ ఏమీలేకుండానే సొసైటీ ఇష్టారాజ్యంగా డిగ్రీ లెక్చరర్ల బదిలీలు నిర్వహించింది. పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు సంబంధించి వేర్వేరుగా సూపరింటెండెంట్లను నియమించి బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టిన సొసైటీ, డీఎల్‌కు సంబంధించి అలాంటి చర్యలేమీ చేపట్టలేదు. కనీస అర్హతలు లేనివారిని ఇన్‌చార్జిలుగా నియమించి ప్రక్రియను మమ అనిపించింది. ఇదే అదునుగా సదరు ఉన్నతాధికారులు అక్రమాలకు తెరలేపారని తెలుస్తున్నది. వాస్తవంగా డిగ్రీ గురుకుల కాలేజీల్లో 2019 మార్చి, అదే ఏడాది ఆగస్టు, తాజాగా ఇటీవల నియామకాలు చేపట్టారు. 2019, 2020లో రిక్రూట్‌మెంట్ అయినప్పుడు మెరిట్ ప్రకారం ఆయా డీఎల్ సబ్జెక్టులకు సంబంధించి 80శాతం మంది వాళ్ల దగ్గరి ప్రాంతాల కాలేజీలను ఎంచుకున్నారు. కేవలం 20శాతం అంటే దాదాపు 170 మంది వరకు తమకు వచ్చిన మెరిట్ ఆధారంగానే దూరప్రాంతాల్లో పోస్టింగ్ ఎంచుకోవాల్సి వచ్చింది. ఐదేండ్లుగా ఇబ్బందులు పడుతున్న వారంతా రిక్వెస్ట్ బదిలీలు సైతం పెట్టుకున్నారు. ఇక › 8వ పేజీలో




